[This question paper contains 2 printed pages.]

**Your Roll No...............**

**Sr. No. of Question Paper : 5434** **H**

Unique Paper Code : 2081001018

Name of the Paper : Translation and Interpretation in Telugu

Name of the Course : **AEC (A) Common Prog. Group**

Semester : II

Duration : 2 Hours Maximum Marks : 60

**Instructions for Candidates**

1. Write your Roll No. on the top immediately on receipt of this question paper.
2. Attempt **four** questions. Question no. **5** & **6** compulsory.
3. **All** questions carry equal marks.

**ఈ కింది ప్రశ్నల్లో నాలుగింటికి సమాధానాలు రాయండి. ఐదు, ఆరవ ప్రశ్నలు తప్పనిసరి.**

**4x15=60**

1. అనువాదం అంటే ఏమిటో నిర్వచించి, అనువాదంలో పాటించాల్సిన నియమాలను సోదాహరణంగా వివరించండి.

2. అనువాదకుని లక్షణాలను తెల్పండి.

3. అనువాదాలవల్ల కలిగే ప్రయోజనాల్ని పేర్కొనండి.

4. యంత్రానువాదం అంటే ఏమిటి? యంత్రానువాద వికాసాన్ని తెల్పండి.

5. ఈ కింది భాగాన్ని ఆంగ్లంలోకి అనువదించండి.

20వ శతాబ్ది తెలుగు సాహిత్య చరిత్రలో 'మాలపల్లి' నవలకు ఒక విశిష్టస్థానం ఉన్నది. అదేమంటే భారతీయ ఆధునిక భాషా సాహిత్యాలలో ఇటువంటి నవల అప్పటికి ఏ ఇతర భాషలోనూ రాలేదు. ఉన్నవ లక్ష్మీనారాయణగారి గొప్పతనం అది. విశిష్టత అది. ఆ తరువాత కాలంలో కాని ప్రేమ్ చంద్, ముల్కరాజ్ ఆనంద్ వంటి భారతీయ ప్రసిద్ధ రచయితలు భారతదేశంలో శతాబ్దులుగా కొనసాగుతున్న సమసామాజిక విరోధమైన అస్పృశ్యతను గూర్చి సృజనాత్మక రచనలను వెలువరించలేదు. ప్రేమ్ చంద్ రచించిన 'రంగభూమి', ముల్కరాజ్ ఆనంద్ రచించిన 'అన్ టచబుల్స్' అనే నవలలు ఈ సమస్యను కరుణ రసార్ద్రంగా, సామాజిక దురన్యాయపరంగా సృజనాత్మక మహాప్రతిభతో రూపొందించినట్లు సాహిత్యవేత్తల వక్కాణం.

ఇంకొక విశిష్టతకూడా ఉన్నది మాలపల్లికి. అదేమంటే ఈ నవల శ్రీకృష్ణుడిలాగా కారాగారంలో పుట్టింది. ప్రపంచ సాహిత్యంలోనే, సామాజిక చరిత్రలోనే ఎన్నో గొప్ప గ్రంథాలు 'జైలు'లో ప్రభవించాయి.

భారతీయ సాహిత్య విషయకంగా చూస్తే ఆధునికకాలంలో పుట్టిన గొప్పరచనలలో మాలపల్లికే ప్రథమస్థానం లభిస్తుందనుకోవాలి. జవహర్లాల్ నేప్రూ రచించిన 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' ఈ కోవలోకి రాదు. అదీకాక దీని రచన అనంతర కాలమే. వెయ్యేళ్ల తెలుగు సాహిత్యంలోనే కారాగారంలో ఇటువంటి గొప్పరచన ఇంకోటి పుట్టలేదని అనుకోవాలి.

6. ఈ కింది భాగాన్ని తెలుగులోకి అనువదించండి.

Bharatha Natyam is an art which consecrates the body which is considered to be in itself, no value. The Bharatha Natyam recital is structured like a great temple: We enter through the Gopuram (outer Hall) of Alarippu, cross the Ardha-mandayam (half - way hall) of Jathiswaram, then the Mandapa (Great Hall) of Shabdam, and enter the Holy precinct of the Deity in the Varnam. This is the place, the space, which gives the dancer expansive scope to revel in rhythem, moods and music of the dance. Silappadikaram and Manimekhalai list dance, music and the personal beauty of the dancer in that order. Yet unfortunately the last and least of them has come to the forefront at the present time. When so much importance is attached to look of the dancer it is but natural that dancing is considered Carnal and Shringar vulgar. The truth is exactly the opposite; it is her dance and music alone that makes a dancer beautiful. Young dancers who go in for novelties will find that their razzle-dazzle does not lost long. On the other hand, if they hold firm to the tradition which like the Great Banyan strikes deep roots and spreads wide branches, they will gain for themselves and those who watch them the dignity and joy of Bharatha Natyam.